ఆకాశవాణి :: హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 30.07.2024 సాయంత్రం 18-10 గంటలు

ముఖ్యాంశాలు

1. లక్షన్నర రూపాయల వరకు రైతు రుణ మాఫీ రెండవ విడత మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు విడుదల చేసింది. ఈ పథకం కింద 6 లక్షల మందికి పైగా రైతులు లబ్ది పొందనున్నారు
2. తెలంగాణ విద్యుత్ విచారణ కమిషన్ కొత్త చైర్మన్‌గా జస్టిస్ మదన్ భీమ్‌రావ్ లోకూర్ నియమితులయ్యారు.
3. ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ విధానాన్ని సమీక్షించేందుకు ఏర్పాటైన కమిటీ - తన తుది నివేదికను సమర్పించలేదని, అలాగే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ 8వ కేంద్ర వేతన సంఘం ఏర్పాటు ప్రతిపాదన తమ వద్ద లేదని ప్రభుత్వం పేర్కొంది.
4. ప్రతిష్టాత్మకంగా తమ ప్రభుత్వం చేపట్టిన ఫార్మాసిటీ ప్రాజక్టును కాంగ్రెస్ ప్రభుత్వం తిలోదకాలిస్తోందని బిఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కె తారక రామారావు విమర్శించారు.

CROP LOAN

శాసన సభ ఆవరణలో ఈరోజు జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ రెండో విడత నిధులను లాంఛనంగా విడుదల చేశారు. శాసనసభ స్పీకరం గడ్డం ప్రసాద్ కుమార్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు ఇతర మంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ రెండవ విడత రుణ మాఫీ కింద లక్షన్నర రూపాయల వరకు మాఫీ చేసింది. ఈ మేరకు 6వేల 190 కోట్ల రూపాయలను ప్రభుత్వం రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. దీంతో సుమారు 6 లక్షల 40 వేల మంది రైతులు ప్రయోజనం పొందారు. ఈ ఏడాది ఆగస్టు కల్లా 2 లక్షల రూపాయల వరకు వ్యవసాయ రుణాలను మాఫీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి విడతలో జులై 19 న లక్ష రూపాయల రుణ మాఫీ చేసింది దీంతో 11లక్షల 34 వేలమంది రైతుకుటుంబాలు లాభపడ్డాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రైతుల ప్రయోజనాలు నేరవేర్చడమే తమ ప్రభుత్వ ప్రాధాన్యాత అని, రాజకీయ ప్రయోజనాలు పొందడం కాదని అన్నారు. 2022 మే 6న వరంగల్ రైతు డిక్లరేషన్ కు తాము కట్టుబడి ఉన్నామని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. నెహ్రూ తీసుకొచ్చిన హరిత విప్లవం, ఇందిరా గాంధీ బ్యాంకుల జాతీయీకరణ, సోనియా గాంధీ నేతృత్వంలోని ఆహార భద్రతా చట్టాన్ని ప్రస్తావిస్తూ రైతులు ఆదుకోవడంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న చారిత్రక కృషిని ముఖ్యమంత్రి కొనియాడారు.

PN

APPOINTED

తెలంగాణ విద్యుత్ విచారణ కమిషన్ కొత్త చైర్మన్‌గా జస్టిస్ మదన్ భీమ్‌రావ్ లోకూర్ నియమితులయ్యారు.  కమిషన్ ఏర్పాటు, నిష్పక్షపాతంగా వ్యవహరించడాన్ని సవాల్ చేస్తూ-  మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌పై - సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాల మేరకు ఈ నియమా జస్టిస్ నరసింహారెడ్డి జస్టిస్ లోకూర్ ఆంధ్రప్రదేశ్  హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు.  కామన్వెల్త్ నేషన్స్‌లో సుప్రీంకోర్టు న్యాయమూర్తి.  విద్యుత్ కొనుగోలుపై గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై విచారణ జరిపేందుకు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఈ కమిషన్‌ను ఏర్పాటు చేసింది.

PAY COMMISSION

ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ విధానాన్ని సమీక్షించేందుకు ఏర్పాటైన కమిటీ - తన తుది నివేదికను సమర్పించలేదని, అలాగే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ 8వ కేంద్ర వేతన సంఘం ఏర్పాటు ప్రతిపాదన తమ వద్ద లేదని ప్రభుత్వం పేర్కొంది.  రాజ్యసభలో ఈరోజు ఆర్థిక శాఖ సహాయ మంత్రి - పంకజ్ చౌదరి లిఖితపూర్వకంగా  ఇచ్చిన ఒక  సమాధానంలో  - కొత్త పెన్షన్ పథకాన్ని రద్దు చేయాలని,   OPS ను పునరుద్ధరించాలని వివిధ వర్గాల నుండి ఎప్పటికప్పుడు ప్రతిపాదనలు అందుతున్నాయని చెప్పారు.  పెన్షన్ వ్యవస్థను సమీక్షించే కమిటీకి వాటిని అందచేసినట్లు మంత్రి తెలిపారు.

NSD

TEACHERS

హైదరాబాద్‌లోని లాల్ బహదూర్ స్టేడియంలో శుక్రవారం జరిగే కార్యక్రమంలో రాష్ట్రంలో ఇటీవల పదోన్నతి పొందిన ఉపాధ్యాయులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంభాషిస్తారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ... నిన్న పోలీస్ డైరెక్టర్ జనరల్ జితేందర్, విద్య, రోడ్లు భవనాలు, ఎస్సీ అభివృద్ధి శాఖల ముఖ్య కార్యదర్శులు, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్, GHMC కమిషనర్ సమాచార పౌర సంబంధాల ప్రత్యేక కమీషనర్ తో టెలి-మీటింగ్ నిర్వహించారు. రాష్ట్రంలో ఇంత పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించడం ఇదే తొలిసారి. శుక్రవారం జరిగే సమావేశంలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయులతో ముఖ్యమంత్రి నేరుగా సంభాషిస్తారని శాంతికుమారి అధికారులకు తెలిపారు. దాదాపు 30,000 మంది ఆహ్వానితులకు వసతి కల్పించేందుకు తగిన ఏర్పాట్లపై అధికారులు చర్చించారు.

PN

KTR

హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫార్మా సిటీ ప్రాజెక్టును చేపట్టేందుకు ప్రభుత్వం వెనుకడుగు వేస్తోందని బిఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు తారకరామారావు ఆందోళన వ్యక్తం చేశారు.ఈరోజు అసెంబ్లీలో పన్నులపై చేపట్టిన

చర్చలో ఆయన మాట్లాడుతూ .  ప్రాజెక్టు కోసం ముచ్చర్లతోపాటు,  పలు గ్రామాల నుంచి సుమారు 12 వేల ఎకరాల భూమిని సేకరించినట్లు చెప్పారు. అయితే  ఈ ప్రాజెక్టును రద్దు చేస్తున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం పలుమార్లు ప్రకటించింది. ప్రాజెక్టును రద్దు చేస్తే,  తమ భూములు ఎప్పుడు తిరిగి వస్తాయో రైతులకు తెలియజేయాల్సిన అవసరం ఉందని రామారావు అన్నారు.   ఫార్మాసిటీ భూములను రైతులకు తిరిగి ఇచ్చేస్తామని గతంలో కాంగ్రెస్ నేతలు కోదండరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు  హామీ  ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

DESK

KOMARAM BHEEM

రాష్ట్ర ప్రభుత్వం - కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అభివృద్ధికి తగిన నిధులు కేటాయించపోతే  ఆ జిల్లాను మహారాష్ట్రలో కలపాలని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీశ్‌బాబు కోరారు.  ఈరోజు శాసనసభలో నీటిపారుదల, పౌరసరఫరాల రంగాలపై చర్చ సందర్భంగా హరీశ్‌బాబు జిల్లా సమస్యలను పరిష్కరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని – పునరుద్ఘాటించారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి,    ఈ ప్రాంత వెనుకబాటుతనాన్ని తొలగించడానికి అధ్యయనం చేసి పరిష్కారాలను సూచించే కమిటీని ఏర్పాటు

చేయాలని హరీష్ బాబు శాసనసభను కోరారు. ప్రధానంగా దక్షిణ తెలంగాణకు నీటిని మళ్లించడం ద్వారా ఉత్తర తెలంగాణను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించిన డాక్టర్ బాబు ఈ విషయంలో దిద్దుబాటు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

PN

RE JOIN

బిఆర్ ఎస్ నుంచి ఇటీవలి కాలంలో అధికార పార్టీలో చేరిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి - ఈరోజు అసెంబ్లీ ఆవరణలోని పార్టీ శాసనసభా కార్యాలయంలో కార్య నిర్వాహక అధ్యక్షుడు కె తారక రామారావు సమక్షంలో మళ్లీ పార్టీలో చేరారు. ఈ విషయాన్ని BRS అధికారిక X సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేసింది

PN

CBI

తెలంగాణ సిఐడి విచారిస్తున్న వెయ్యి కోట్ల రూపాయల జిఎస్ టి కుంభకోణాన్ని కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐకి బదిలీ చేయడంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోక్యం చేసుకోవాలని గోషామహల్ బిజెపి ఎమ్మెల్యే టి రాజాసింగ్ కోరారు. అమిత్

షా కు రాసిన ఒక లేఖలో రాజాసింగ్ ప్రజా ప్రయోజనాలు, పరిపాలనా వ్యవస్థల సమగ్రతలపై తీవ్ర ప్రభావాలు చూపించే ఇటువంటి విషయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

పిఎన్

DOMESTIC

సైబరాబాద్ పోలీస్ కమీషనర్ కార్యాలయంలోని మహిళా, - పిల్లల భద్రతా విభాగం DCP - సృజన కర్ణం ఆధ్వర్యంలో గృహ హింసపై సమన్వయ సమావేశం జరిగింది. షీ టీమ్స్, మనుషుల అక్రమ రవాణా విభాగం, సఖీ సెంటర్, భరోసా సెంటర్ ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. గృహ హింస బాధితులకు సమయానుకూలంగా పూర్తి సహాయం అందించడంతో పాటు సహాయ వ్యవస్థలను మెరుగుపరచడం ఈ సమావేశం ముఖ్యఉద్దేశం. రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల సంక్షేమ అధికారులు, సఖీ కేంద్రాలు, మహిళా వృద్ధి సాధికార కేంద్రాల ప్రతినిధులతోనూ డిసిపి సృజన సమావేశమయ్యారు.

PN

ధర్నా

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఉద్యోగ భద్రత హామీ అమలుకు డిమాండ్ చేస్తూ ఈ రోజు అసెంబ్లీ ముట్టడికి సమగ్ర శిక్ష ఉద్యోగులు

ప్రయత్నించారు. అడ్డుకున్న పోలీసులు వారిని ఎక్కడిక్కడ అరెస్టు చేసారు. అధికారంలోకి వస్తే తమను పర్మినెంట్ చేస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తమకు కనీస వేతనంతో సహా ఉద్యోగాన్ని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేసారు.

పిటిసి



**CROP LOAN :**

Chief Minister Revanth Reddy released the second instalment of funds for the crop loan waiver scheme at a program held on the Legislative Assembly premises today. Assembly Speaker Gaddam Prasad Kumar, Deputy Chief Minister Bhatti Vikramarka, Agriculture Minister Thummala Nageswara Rao and other ministers attended the program. Under this second phase, agriculture loans up to 1.5 lakh rupees are being waived by depositing 6,190 crore rupees into farmers' bank accounts. About 6.40 lakh farmers were benefiting from the release of these funds. The Congress government has decided to waive agriculture loans up to 2 lakh rupees by August 2024. In the first instalment, loans up to one lakh rupees were waived on July 19, benefiting 11.34 lakh families. Speaking on the occasion, the Chief Minister said for his government, the interest of the farmer is paramount, not political benefit. He reiterated the commitment made in the Warangal Farmer's Declaration on May 6, 2022, that the happiness of farmers is a priority. The Chief Minister praised the historical efforts of the Congress party in supporting farmers, mentioning the Green Revolution brought by Nehru, Indira Gandhi's